ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫజ్ర్ నమాజ్ ముగించిన తరువాత, సూర్యుడు బాగా ఉదయించే వరకు ఆయన నమాజు చేసిన చోటనే కూర్చునేవారు

జాబిర్ బిన్ సమురహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫజ్ర్ నమాజ్ ముగించిన తరువాత, సూర్యుడు బాగా ఉదయించే వరకు ఆయన నమాజు చేసిన చోటనే కూర్చునేవారు, ఆయన ఫజ్ర్ (ఉదయం) నమాజు చేసిన చోట నుండి సూర్యుడు ఉదయించే వరకు
లేచేవారు కాదు. సూర్యుడు ఉదయించిన తర్వాతనే లేచేవారు. సహాబాలు (జాహిలియ్యా) అజ్నా
కాలం నాటి విషయాలను మాట్లాడుకుంటూ, నవ్వుకునేవారు మరియు ప్రవక్త సల్లల్లాహు
అలైహి వసల్లం కూడా చిరునవ్వు నవ్వేవారు. [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ (సంప్రదాయం) ఏమిటంటే, వారు ఫజ్ర్ నమాజ్ చేసిన తర్వాత, సూర్యుడు ఉదయించి పైకి వచ్చే వరకు తాను ఫజ్ర్ నమాజ్ చేసిన స్థలంలోనే కూర్చునేవారు. వారు ఫజ్ర్ నమాజ్ చేసిన ఆ స్థలం నుండి సూర్యుడు ఉదయించే వరకు లేచేవారు కాదు. సూర్యుడు ఉదయించిన తరువాత ఆయన అక్కడి నుండి లేచేవారు, మరియు ఆయన మౌనంగా ఉండగా, సహాబాలు తాము ఇస్లాం స్వీకరించడానికి పూర్వం జరిగిన కొన్ని విషయాల గురించి మాట్లాడుకుంటూ, ఆనాటి తమ అజ్ఞానానికి నవ్వుకునేవారు మరియు ఒక్కోసారి ఆయన కూడా వారితో పాటు చిరునవ్వు నవ్వేవారు.

http://sunnah.global/hadeeth/te/show/65411